# ఉల్లాసంగా ఉత్సాహంగా

గజ్వేల్ ప్రోమో రన్ లో పాల్గొన్న రన్నర్స్




4 లో


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం... ప్రజల కోసం

సిద్దిపేట

సోమవారం | 13 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 5




# పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు

## పారిశ్రామికంగా అభివృద్ధితోనే యువతకు ఉపాధి

### పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నంగునూరు, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): మారుమూల ప్రాంతాలకు పరిశ్రమలు వచ్చినప్పుడే చదువుకున్న యువతకు ఉపాధి లభిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని నర్మెట పారిశ్రామిక ప్రాంతంలో 210 కోట్లతో వ్యయంతో జునో జూల్ బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంప్రెస్ట్ బయో-గ్యాస్ (సి బి జి) ప్రాజెక్టుకు ఆదివారం నాడు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, రాజ్యసభ సభ్యులు భువనేశ్వర్ కలిత, లోకసభ సభ్యుడు ఎన్.కె .ప్రేమ చంద్రన్, మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు, మాజీ పార్లమెంట్ సభ్యుడు రాయపాటి సాంబశివరావు, ప్రభుత్వ ఉన్నత అధికారులు శశాంక, నిఖిల్ చక్రవర్తి రిటైర్డ్ అధికారులు మిగతా 2లో..

# ఎగవెట్టుడు..కూలగొట్టుడు

## ప్రజలకు అండా బిఆర్ఎస్

## కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాల్సిందే

### మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



సిద్దిపేట, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి): ఇచ్చిన హామీలు ఎగవెట్టుడు .... పేదల ఇండ్లుకూలగొట్టుడు తప్ప కాంగ్రెస్ చేస్తుందేమి లేదని మాజీ మంత్రి ,సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు ఎద్దేవా చేశారు. అలవిగాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నైజం ప్రజలకు ఇప్పటికే అర్థం అయ్యిందని, కొత్త హామిల సంగతి అటుంచి, గతంలో కొనసాగిన పథకాలను కొనసాగించలేని దుస్థితిలో మిగతా 2లో..



## మోడల్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

ఇంటర్ ఫలితాల్లో దారుణ పరిస్థితి

విద్యా ప్రమాణాలపై సందేహాలు

కేవలం 20 శాతం మాత్రమే ఉత్తీర్ణత

2 లో



# ఎగవెట్టుడు..కూలగొట్టుడు

### ప్రజలకు అండా బిఆర్ఎస్

### కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాల్సిందే

### మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ సర్కారు ఉందన్నారు. ఆదివారం నాడు పట్టణంలోని పలు వార్డులకు చెందిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ పాషా, షాబాస్ ,పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు దొంతుల సురేష్ తదితరులు బీఆర్ఎస్ లో చేరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ కొత్త పథకాలు మంజూరి చేయటం అటుంచి, గతంలో మంజూరైన పథకాలు కూడా కాంగ్రెస్ సర్కారు కూడా బంద్ చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో అమలు చేస్తామని హామీ ఇచ్చిన వాగ్దానాలు, పథకాలన్ని సమిష్టి సహకారంతో పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, కూట్లే రాయి తీయనోడు ఏట్లే రాయి తీస్తా అన్నట్టుగా రేవంత్ వ్యవహారం ఉందని, కేరళ ప్రచారంలో అంతా మంచిగా ఉందని, మోసం మాటలు చెబుతూ అక్కడి ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నాడన్నడని, రేవంత్ వెంట ప్రజలు ఎందరు ఉన్నారో త్వరలోనే తెలుస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 ఏమైయ్యాయని, ఒక్కో మహిళకు నెలకు రూ.2500 చొప్పున ఇస్తే, ఒక్కొక్కరికి 75 వేలు బాకీ పడ్డ కేంద్ర ప్రభుత్వం పై మహిళలు యుద్దానికి రేడిగా ఉన్నారని, పెన్షన్ పెంపు మాట ఉట్టిదే అయ్యిందన్నారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మాజీ మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, నాయకులు పత్రి శ్రీనివాస్, దరిపల్లి శ్రీను, నాయిని చంద్రం, వంగ తిరుమల రెడ్డి, మోయిజ్, లప్లీ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

దౌల్తాబాద్, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): దౌల్తాబాద్ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలు తీవ్ర నిరాశను కలిగించాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో దౌల్తాబాద్ మోడల్ కళాశాల విద్యార్థులు కనీస ఉత్తీర్ణత సాధించలేకపోయారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా ఉండటం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మొత్తం 30 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో కేవలం 6 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇది సుమారు 20 శాతం మాత్రమే కావడం గమనార్హం. అలాగే ద్వితీయ సంవత్సరంలో 48 మంది విద్యార్థుల్లో కేవలం 11 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించడం విద్యా ప్రమాణాలపై అనుమానాలు కలిగిస్తోంది. ఈ ఫలితాలు విద్యార్థుల విద్యా స్థాయిని మాత్రమే కాకుండా, కళాశాలలో బోధన విధానం, ఉపాధ్యాయుల లోపాలు, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వంటి అంశాలు కూడా ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు కళాశాల నిర్వహణపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మోడల్ కళాశాలల ద్వారా నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ఈ విధమైన ఫలితాలు ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఉన్నాయని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కళాశాలలో ఉపాధ్యాయుల కొరత, సరైన అకాడమిక్ ప్లానింగ్ లోపం, విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ లేకపోవడం వంటి కారణాలు ఈ పరిస్థితికి దారితీసి ఉండవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కళాశాల పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. లేదంటే భవిష్యత్తులో మరింత మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

# పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు

మొదటి పేజీ తరువాయి..

వి రమేష్, ఎస్ వి పిళ్ళై లతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ప్రభుత్వం భూసేకరణ చేస్తే నేటి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ కూడా వివక్ష చూపకుండా పరిశ్రమలను ఏర్పాటు చేసి పూర్తి చేయటమే కాకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ రోజుల్లో ప్రతి పౌరుడికి ఇంధనం అవసరం ఉందన్నారు. ఇతర దేశాల నుండి భారతదేశం 65శాతం ఇంధనాన్ని



ఎగుమతి చేసుకుంటున్నదన్నారు. యుద్ధం ద్వారా ఇంధనం కొరక ఏర్పడుతోందని,దీంతో యుద్ధం ఆగాలని అందరూ కోరుకుంటున్నారని చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ మేక్ ఇన్ ఇండియా అన్న మాదిరిగానే రాష్ట్ర ముఖ్యమంత్రి మేకింగ్ తెలంగాణ నినాదంతో పాలన కొనసాగిస్తున్నారన్నారు. జునో జౌల్ సంస్థ ఇక్కడ పరిశ్రమను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ పరిశ్రమను డిసెంబర్ చివరినాటికి



పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్రంలో ఇలాంటి మరిన్ని గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ, సిద్దిపేట ప్రాంతాన్ని బయో ఎనర్జీ హబ్ గా మారుస్తామన్నారు.ఈ సందర్భంగా హరీశ్ రావు తో మాట్లాడుతూ ఈ ప్రాంతానికి బయోగ్యాస్ రావడంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణమే ముఖ్య కారణమన్నారు. జునో జౌల్ బయో ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ ధైర్యంతో ఇక్కడ కంపెనీ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. వ్యవసాయ వ్యర్థాలను ఇంధన గా మార్చడం ద్వారా పర్యావరణ సమస్యను పరిష్కరించడమే కాకుండా రైతులకు, స్థానిక ప్రజలకు కొత్త ఆర్థిక అవకాశాలు కల్పిస్తుందన్నారు.




# ప్రజలను చైతన్య పరిచేందుకే కనువిప్పు కార్యక్రమం



### సైబర్ నేరలపై ప్రజలకు అవగాహన

### మూఢనమ్మకాలను ఎవరు నమ్మవద్దు

### కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు

### దుబ్బాక సీఐ రాజేష్

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): ప్రస్తుత సమాజంలో ప్రజలందరూ సైబర్ నేరాలపై మరింత అవగాహన కలిగి ఉండాలని, మూఢనమ్మకాల జోలికి పోవద్దని దుబ్బాక సిఐ టి.రాజేష్ తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం దుబ్బాక మున్సిపాలిటీ లోని ధర్మాజీపేట వార్డులో పోలీస్ కళాబృందం తెలంగాణ సాంస్కృతిక కళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కనువిప్పు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పోలీస్ కళాబృందం సభ్యులు, సాంస్కృతిక కళాకారులు పలు సామాజిక అంశాలపై చైతన్యపరిచేలా పాడిన పాటలు ప్రజలను అలరించాయి.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, డ్రగ్స్, గంజాయి, కొకేన్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని, అపరిచితులకు ఓటిపి, బ్యాంకు ఖాతా, ఆధార్, ఏటీఎం కార్డు వివరాలను చెప్పొద్దని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నా, కలిగి ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళల, బాలికల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, వారిని వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మెరిసిన ములుగు విద్యార్థినిలు



### 900 దాటిన మార్కులు

### అభినందించిన ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం

ములుగు,ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో మండల కేంద్రమైన ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు ప్రతిభను కనబరిచారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 83 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 44 మంది(50%) ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో 90 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19 మంది(21%) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.కాగా మండల కేంద్రమైన ములుగు గ్రామానికి చెందిన అంకిత ఎంపీసీలో 1000 మార్కులకు గాను 904 మార్కులు, బైపీసీలో  శృతి 941,ఓ నందిని 917,సీఈసీ లో మూడు చింతలపల్లి మండలం కొల్తూరు గ్రామానికి చెందిన ఉ వైష్ణవి901 మార్కులు సాధించి కళాశాలకే వన్నెతెచ్చారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మెరిసిన మట్టిలోని మాణిక్యాలను కళాశాల ప్రిన్సిపాల్ శశికళ ఉపాధ్యాయులు అభినందించారు.ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర ఫలితాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే సీపీఐ ఇంటింటా ప్రచారం



### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

కొమురవెల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పేర్కొన్నారు. సీపీఐ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా కొమురవెల్లి, అయినాపూర్ గ్రామాలలో మండల సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రజలు పార్టీ పోరాటాలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దున్నే వాడికి భూమి అనే నినాదంతో లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సీపీఐకే దక్కిందని తెలిపారు. ఆ పోరాటంలో వేలాది మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర ఎర్రజెండాకు ఉన్నదని గుర్తు చేశారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కూడా కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారని, పోలీసు నిర్బంధాలు, జైలు జీవితం ఎదుర్కొంటూ ప్రజల కోసం పోరాడిన చరిత్ర ఉందని చెప్పారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సీపీఐ పనిచేస్తూ కార్మికులు, రైతు కూలీలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు.ఈ ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కోసం గత పదేళ్లుగా జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య గౌడ్, డివిజన్ నాయకులు వలబోజు నర్సింహాచారి, నంగి కనకయ్య, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, బింగి పోషయ్య, మల్లం అంజయ్య, ఎస్. వెన్నెల, రమేష్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.



## రాజేశ్వర్ రెడ్డి కి మరో అరుదైన గౌరవం



సిద్దిపేట, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):- సిద్దిపేటకు చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు డా.కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డి కి  మరోసారి అరుదైన గౌరవం దక్కింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సంస్థ వారు ప్రతి సంవత్సరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ కళా సేవా రంగాలలో పలు అంశాలపై విశేష కృషి చేసిన వారికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డును ప్రధానం చేస్తారు. ఈసారి జ్యోతిషరంగంలో, ఆధ్యాత్మిక రంగంలో, సాహిత్య రంగంలో రాజేశ్వర్ రెడ్డి చేసిన విశిష్ట సేవలను గుర్తించి శనివారం రాత్రి హైదరాబాదులోని శ్రీ త్యాగరాజ గానసభ వేదికలో  తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డును అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈ సంవత్సరం ఏడుగురికి ఈ అవార్డు అందజేశారు వారిలో కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డి ఒకరు కావడం విశేషం.ఈ సందర్భంగా సిద్దిపేటలో ప్రముఖులు మేధావులు రాజేశ్వర్ రెడ్డిని అభినందించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మెరుగైన ప్రతిభ

కొమురవెల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):- మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదివిన విద్యార్థులు విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచారు. మొత్తం 63 మంది విద్యార్థుల్లో 40 మంది ఉత్తీర్ణత సాధించి 63.5 శాతం ఫలితాన్ని నమోదు చేశారు.గ్రూపుల వారీగా పరిశీలిస్తే ఓపిగిఊ గ్రూప్లో 39 మంది విద్యార్థులకు గాను 30 మంది ఉత్తీర్ణత సాధించగా, ఇఉఇ గ్రూప్లో 24 మందికి గాను 11 మంది పాస్ అయ్యారు.ఈ సందర్భంగా ఓపిగిఊ గ్రూప్లో బి. భవ్యశ్రీ 474/500 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరచగా, ఇఉఇ గ్రూప్లో జి. భార్గవి 454/500 మార్కులతో ప్రతిభ చాటారు.ఈ ఫలితాలపై పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా ఎమ్మార్పీఎస్

### నర్సింలు కుటుంబానికి పరామర్శ, నిత్యావసర సరుకుల పంపిణీ



దౌల్తాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు కింద పడి మృతిచెందిన తిర్మలాపూర్ గ్రామానికి చెందిన యాకటి నర్సింలు కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింలు మరణం చాలా దురదృష్టకరమని, వారి మరణం కుటుంబానికి తీవ్ర లోటు అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని కోరారు. నర్సింలు కుటుంబానికి బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు. అలాగే అవసరమైనప్పుడు తమ వంతు సహాయం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, స్థానిక యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా

**గజ్వేల్ ప్రోమో రన్ లో పాల్గొన్న రన్నర్స్**

**ఋఆటపాటలతో హోరెత్తిన ఐఓసీ మైదానం**

**ఋప్రతి ఒక్కరు వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలి**

**ఋడ్రగ్స్ గంజాయికి దూరంగా ఉండాలి**

**ఋప్రోమో రన్ లో పాల్గొన్న వక్తలు**




గజ్వేల్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): గజ్వేల్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రోమో రన్ ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. ఆదివారం ఉదయం పట్టణంలోని ఐఓసీ మైదానం పచ్చటి రంగును సంతరించుకుంది. మెడ్-వన్ హాస్పిటల్స్-తెలంగాణ రన్నర్స్ సహకారంతో నిర్వహించిన ఈ రన్ లో పెద్ద ఎత్తున రన్నర్స్ పాల్గొన్నారు.మొదట 10కే రన్ ను గజ్వేల్ ఏసీపీ కోణం నర్సింలు, ఇన్స్ పెక్టర్లు వి. రవికుమార్, ఎస్కే లతీఫ్ లు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం 5కే రన్ ను ఏసీపీ, ఇన్స్పెక్టర్లతో పాటు మాజీ సర్పంచ్ ఎల్కంటి సంతోష్ వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున రన్నర్స్, వాకర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మై విలేజ్ షో బృందం మాటలు, మోహన్ జుంబా డాన్స్, దివ్య హోస్టింగ్ అందరిని అలరించాయి. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెడల్స్ అందజేశారు.10కె రన్ మేల్ మొదటి విజేతగా కుల్దిప్ సింగ్ నిలువగా, ఫీమేల్ లో నవీనారెడ్డి, 5కె రన్ లో మేల్ లో 5కె రన్ ఫీమేల్ లో శ్రీక్షేత్ర నిలిచారు. వారికి స్పాన్సర్స్ బహుమతులు అందజేశారు.అనంతరం ఏసీపీ నర్సింలు మాట్లాడుతూ ఋప్రతి ఒక్కరు వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని, డ్రగ్స్ గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరు గంజాయి, డ్రగ్స్ కి దూరంగా ఉంటూ ఆరోగ్యకర జీవితం వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు.మెడ్ వన్ హాస్పిటల్స్ ప్రతినిధి సంగీతా మాట్లాడుతూ.. వ్యాయామంలో అనేక వ్యాధులు దూరం అవుతాయని, ప్రతి రోజు వ్యాయామం అలవాటు చూసుకోవాలన్నారు. హంస హోమియోపతి మెడికల్ కళాశాల యజమాని ఎక్కలదేవీ ఉమేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు హెల్తీ లైఫ్ స్టైల్ ను అలవాటు చేసుకోవాలని, భవిష్యత్తుకు మంచి అలవాట్లను ఎంచుకునేలా గజ్వేల్ రన్నర్స్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. వారితో డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షా రెడ్డి, స్పాన్సర్స్ రాజుగౌడ్, గీతాంజలి రాజిరెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, గోలి సంతోష్, రాజు, శేఖర్, ఐఎంఏ ప్రతినిధి నరేష్ బాబు, ఆంజనేయులు, సబ్బని శ్రీనివాస్, యాదగిరి, తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, ప్రతినిధులు రవి, రాజు, బాపిరెడ్డి, స్వాతి, గజ్వేల్ రన్నర్స్ వెంకటేష్, జంగం రమేష్ గౌడ్, ఆంజనేయులు, మధుసూదన్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, లింగారెడ్డి, సత్యం, గోవర్ధన్ రెడ్డి, తాళ్ల నరేష్, కనకయ్య, వెంకటేశ్వర్లు, కరుణాకర్, ప్రమీద్, గణేష్, శ్రీశైలం, జయపాల్, కన్నా, కోటె స్వామి, నానిగౌడ్, ముస్తఫా, బాలు, గుజ్జ ప్రవీణ్, అష్రఫ్, ఎన్సీసీ క్యాడేట్లు తదితరులు ఉన్నారు.2







## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

### ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ఫలితాలు



దౌల్తాబాద్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మార్చి 2026 ఫలితాలు విశేషంగా నమోదయ్యాయి. ప్రధమ సంవత్సరం ఫలితాలలో 50 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 65 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీసీ గ్రూపులో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని అనుశ్రీ 470లో 449 మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచింది. అలాగే





ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు కే. నందిని 1000లో 965 మార్కులు, రక్షిత 1000లో 940 మార్కులు సాధించి కళాశాలకు గౌరవం తెచ్చారు. విద్యార్థుల ఈ విజయంపై ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల పట్టుదల కారణమని తెలిపారు.

## ఇంటర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని వర్షిత కు ఘన సన్మానం



గజ్వేల్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ వార్డ్ లో ఉదయ్, థెరీసా దంపతుల కుమార్తె వర్షిత గీతాంజలి కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో 980/ 1000 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణురాలు అయిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపిన వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్, బిఆర్ఎస్ పార్టీ 2 వ వార్డ్ అధ్యక్షులు నరేష్ అనంతరం వారు మాట్లాడుతూ వర్షిత అభినందనలు తెలిపి రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# సెయింట్ మెరిస్ రాష్ట్రంలోని అగ్రశ్రేణి పాఠశాలల్లో ఒకటిగా నిలుస్తుంది



**గ్రంథాలయాలు... నిశ్శబ్ద అధ్యయనంతో పాటు మానసిక వికాసానికి దోహదం**

**రాష్ట్రవ్యాప్తం చేస్తే చక్కటి ఫలితాలు సాధన సాధ్యం**

**సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెచ్చి గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి**

**రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్**

**వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ**






గజ్వేల్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): గ్రంథాలయాలు నిశ్శబ్ద అధ్యయనంతో పాటు మానసిక వికాసానికి దోహదపడనుండగా, సెయింట్ మేరీస్ చేపట్టిన ఇంటింటా గ్రంథాలయ కార్యక్రమం చక్కటి ఫలితాలు ఇస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ స్పష్టం చేశారు.ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో ఇంటింటా గ్రంథాలయ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. చారిత్రక పుస్తకాలతో పాటు ఆధునికత జోడించి నేటితరం సమాజానికి అందిస్తే చక్కటి ఫలితాలు సాధించవచ్చని,ఆ దిశగా దృష్టి పెట్టిన నిర్వాహకులు ఇన్నారెడ్డి ప్రశంసించక తప్పదని స్పష్టం చేశారు. ముఖ్యంగా 30 వేల పుస్తకాలను 3వేల మందికి పంచడం లక్ష్యంగా పెట్టుకోగా, ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో చేపట్టి రాష్ట్రవ్యాప్తం కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తామని పేర్కొన్నారు. గ్రంథాలయాలు నిశ్శబ్ద వాతావరణౌ సృష్టించ నుండగా, నూతన, చారిత్రాత్మక, సాహిత్య, సైన్స్, ఇతిహాసాది అంశాలపై అవగాహన పెరిగి దేశ భవిష్యత్తులో ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. మానవ నాగరికత, ఆధునిక, సాంకేతిక విజ్ఞానాన్ని రక్షించి కొత్త తరానికి అందించే ఈ మహోత్తర కార్యక్రమ విజయవంతానికి తమ వంతు సహకారం ఉంటుందని చెప్పారు. ఇంటింటా గ్రంథాలయాలు విజ్ఞానాన్ని, వికాసాన్ని, వివేకాన్ని పంచే జ్ఞాన కేంద్రాలుగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి పుస్తకం మిస్సైల్ వలే పనిచేస్తుందని, అందులోని జ్ఞాన శక్తిని ఏకాగ్రతతో పొందవచ్చని తెలిపారు.నేటి యుద్ధాల్లో విధ్వంసర క్షిపణులు మానవుని మేధస్సు నుంచి పుట్టుకు రాగా, ప్రపంచ అభివృద్ధికి వినియోగిస్తే బాగుండేదని చెప్పారు.జ్ఞాన కేంద్రాలతో విశ్లేషణాత్మక శక్తి పెరుగుతుందని,దీన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు.25 ఏళ్ల ప్రస్థానంలో వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉన్నత శిఖరాలకు చేర్చిన సెయింట్ మెరిస్ రాష్ట్రంలోని అగ్రశ్రేణి పాఠశాలల్లో ఒకటిగా నిలుస్తుందని అన్నారు. విద్యను స్థిరాస్తిగా భావిస్తే ఉన్నత శిఖరాలకు చేరడం పెద్ద కష్టమేమీ కాదని స్పష్టం చేస్తూ ఆ దిశగా నేటి తరం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అయితే పుస్తక పఠనంతో విలువలతో కూడిన విద్య, నైపుణ్యత, మేధోశక్తి పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యమ నేత ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డుపై ఐమాక్స్ లైట్ల మరమ్మత్తు



గజ్వేల్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): జగదేవపూర్ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన ఐమాక్స్ స్ట్రీట్ లైట్లు కొంతకాలంగా పనిచేయకపోవడం తో ప్రజలకు ఇబ్బ ందులు ఎదురవుతున్నాయి. దీనిపై స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు ల మేరకు స్థానిక సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ పాలకవర్గ సభ్యులు స్పందించారు.ఆదివారం ప్రత్యేకంగా సిబ్బందిని పంపించి మెయిన్ రోడ్డుపై ఉన్న ఐమాక్స్ లైట్లను మరమ్మత్తు చేయించారు. లైట్లను సరిచేయడంతో రాత్రి సమయంలో రహదారిపై వెలుతురు మెరుగుపడింది. దీంతో ప్రయా ణికులు, వ్యాపారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై లైట్ల నిర్వహణపై అధికా రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కవితా శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు పాలకవర్గ సభ్యులు మచ్చ బాబు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపూర్‌లో హెల్త్ సబ్ సెంటర్కు భూమి పూజ



దౌల్తాబాద్, ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి ): మండలం గోవిందపూర్ గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్కు గ్రామ సర్పంచ్ ఉప్పల దాస్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా త్వరలోనే గ్రామంలోనే ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.ఈ హెల్త్ సబ్ సెంటర్ ద్వారా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులకు సమయానికి వైద్య పరీక్షలు, టీకాలు, ప్రాథమిక చికిత్సలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ఆరోగ్య రంగం ముఖ్యమైనదని, ఈ కేంద్రం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి.రాజు మాట్లాడుతూ, గ్రామానికి హెల్త్ సబ్ సెంటర్ మంజూరు కావడం సంతోషకరమని, పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.మల్లేష్, జి.ప్రభాకర్, జి.చంద్ర మౌళి, సాయి తేజతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్**

బెజ్జంకి ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి): గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ అన్నారు. మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో 10లక్షల రూపాయల విలువ గల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ఆయన గ్రామసర్పంచ్ గాజె రవళిశ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో మౌళిక వసతుల అభివృ ద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, జెల్ల ప్రభాకర్, భైర రాజేందర్, ఉపసర్పంచ్ టేకు జ్యోతిసంపత్, కూన మంగ శ్రీనివాస్, శ్రీశైలం, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చెలిమి ఫౌండేషన్



గజ్వేల్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్ గ్రామానికి చెందిన సల్లూరి మహేష్ గత ఎడాది నుంచి ఆరోగ్యం క్షీణించి రెండు కిడ్నిలు పాడై డయాలసిస్ మీద చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న చెల్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య ఖర్చుల నిమిత్తం నగదు రూ.11,500 లు,సుమారు మూడు వేల ఐదు వదల రూపాయల నిత్యవసర సరుకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చెలిమి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న ఏ కుటుంబానికైనా అండగా ఉంటామని అన్నారు. చెలిమి ఫౌండేషన్ ప్రారంభం నుండి నేటి వరకు 86వ కార్యక్రమాన్ని నిర్వహించామని ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా అనేకమందికి చెలిమి ఫౌండేషన్ భరోసాగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి నాగపూరి రమేష్ ,కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు టెంటు నర్సింలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అర్థిక సహాయం



గజ్వేల్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):జగదేవపూర్ గ్రామానికి చెందిన యువకుడు కొంపల్లి జహంగీర్ ముదిరాజ్ ఇటీవల ప్రమాదవశాత్తు కెనాల్లో నీట మునిగి మృతి చెందిన విషయం విదితమే.ఈ ఘటనతో మృతుడి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ఈ నేపథ్యంలో ఆదివారం జగదేవపూర్ బిఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి నగదు రూ.12,000/- ఆర్థిక సహాయం అందజేశారు. పరమర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు వార్డ్ సభ్యులు మచ్చ బాబు శ్రీనివాస్ గౌడ్ బచ్చలి భాస్కర్ మాజీ వార్డు సభ్యులు కొంపల్లి మహేష్ నాయకులు కొంపల్లి మైసయ్య ముదిరాజ్ సంఘం నాయకులు కూడా పాల్గొని మృతుడి కుటుంబానికి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.